- 2036లో ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ బిడ్‌ను సమర్పించింది.
- 2025లో భోపో ప్రపంచ కప్‌ను భారత్ నిర్వహించనున్నది.
- 2026లో కామన్వెల్త్ క్రీడలను స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో నిర్వహించనున్నారు. ఇవి ఆస్ట్రేలియాలో జరిగాయి. కానీ ఆ దేశం క్రీడల నిర్వహణకు ఆశక్తకత ప్రదర్శించడంతో వేదికను మార్చారు.
- మహిళల ఆసియాన్ హాకీ చాంపియన్స్ ట్రోఫీని భారత్ గెలుచుకుంది. తుది పోరులో చైనాను ఓడించింది.
- పురుషుల జూనియర్ జాతీయ హాకీ చాంపియన్‌షిప్‌లో పంజాబ్ జట్టు విజయం సాధించింది. తుది పోరులో ఉత్తరప్రదేశ్‌ను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది.
- 38వ జాతీయ క్రీడలను 2025, జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్‌లో నిర్వహించనున్నారు.
- చెస్ ఒలింపియాడ్‌ను హంగేరీలోని బుడాపెస్ట్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో పురుషులు, మహిళల విభాగంలో భారత్ బంగారు పతకాలను గెలుచుకుంది.
- ఎస్ఎఎఫ్ఎఫ్ అండర్-17 ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌ను భారత్ గెలుచుకుంది. ఫైనల్స్‌లో బంగ్లాదేశ్ జట్టును ఓడించింది.
- కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఈఎస్‌కేటీ (ఠిసెట్) అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని పూర్తి రూపం 'రిటైర్డ్ స్పోర్ట్స్ పర్సన్ ఎంపవర్‌మెంట్ ట్రెయినింగ్'. 20-50 సంవత్సరాల మధ్య ఉండి, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న వాళ్లు/విజేతలు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.
- కోపా అమెరికా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌ను అర్జెంటీనా గెలుచుకుంది. తుది పోరులో కొలంబియాను ఓడించింది.
- యూరోపియన్ సాకర్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను స్పెయిన్ జట్టు గెలుచుకుంది.

అంతర్జాతీయం

అంతరిక్షం

అపరేషన్ ద్రోణగిరి
- పౌరుల జీవన నాణ్యతను పెంచేందుకు శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆపరేషన్ ద్రోణగిరిని ప్రారంభించింది. నేషనల్ జియోస్పేషియల్ 2022లో ఇది భాగం. తొలి దశలో ఉత్తరప్రదేశ్, హర్యానా, అసోం, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల్లో దీన్ని అమలు చేస్తారు. వ్యవసాయం, రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ తోడ్పడుతుంది.

డైరెక్ట్-టు-డివైస్
- దేశంలో తొలిసారి డైరెక్ట్ టు డివైస్ సొకర్యాన్ని బీఎస్ఎన్ఎల్ ప్రారంభించింది. ఫోన్ సిగ్నల్స్ నేరుగా ఉపగ్రహం నుంచే అందుతాయి. ఇప్పటి వరకు ఈ సౌకర్యం అత్యవసర సేవలు, సైన్యాలకు మాత్రమే పరిమితం ఇక నుంచి ఇది సామాన్యులకు కూడా అందుబాటులోకి వస్తుంది.

జీ శాట్-ఎన్2
- స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్‌ను వినియోగించి జీ శాట్ ఎన్2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు. ఈ ఉపగ్రహం బరువు 4700 కేజీలు. భారత్‌కు చెందిన వాహక నౌక మార్క్-3 కేవలం 4000 కేజీలు మాత్రమే మోసుకెళ్గగలదు. అందుకే ఫాల్కన్-9 రాకెట్‌ను వినియోగించారు.

మూడో లాంచ్ ప్యాడ్
- శ్రీహరికోటలో మూడో లాంచ్ ప్యాడ్‌ను ఇస్రో ఏర్పాటు చేయనుంది. కొత్త తరం ఉపగ్రహ వాహక నౌకలను ఇక్కడి నుంచే ప్రయోగించనుంది.

ఎస్ఎస్ఎల్వీ-డీ3
- సూక్ష్మ ఉపగ్రహ వాహక నౌక ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం-08ను ఆగస్ట్ 16న విజయవంతంగా ప్రయోగించారు. దీని బరువు 175.5 కేజీలు.

పుష్పక్
- ఇది ఒక పునర్‌వినియోగ వాహక నౌక. కర్ణాటకలోని చిత్రదుర్గలో విజయవంతంగా ఈ ఏడాది పలుమార్లు ప్రయోగించారు.

రూమి-1
- తమిళనాడు కేంద్రంగా ఉన్న అంకుర సంస్థ స్టార్టప్ స్పేస్ జోన్ దీన్ని అభివృద్ధి చేసింది. ఇందుకు మార్టిన్ అనే సంస్థతో జట్టు కట్టింది. మొబైల్ లాంచర్‌ను వినియోగించి ప్రయోగించింది. 3 క్యూబ్ ఉపగ్రహాలతో పాటు 50 పికో ఉపగ్రహాలను ప్రయోగించింది. భూతాపం, పర్యావరణ మార్పులపై సమాచారాన్ని సేకరిస్తుంది.

3డీ ప్రింటెడ్ ఇంజిన్
- ప్రపంచంలోనే తొలిసారి 3డీ ప్రింటెడ్ ఇంజిన్‌తో రాకెట్‌ను ఐఐటీ మద్రాస్‌కు చెందిన అంకుర సంస్థ అగ్నికుల్ కాస్మోస్ ప్రయోగించింది. అలాగే ఇది దేశంలో తొలి సెమీ క్రయోజనిక్ ఇంజిన్ ఆధారిత రాకెట్. అలాగే ఇది తొలిసారి ప్రైవేట్ లాంచ్ ప్యాడ్ (ప్రయోగ వేదిక) నుంచి పరీక్షించారు. దీని పేరు ధనుష్. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో అగ్నికుల్ దీన్ని ఏర్పాటు చేసింది.

యాక్సియామ్ మిషన్
- యాక్సియామ్-4 మిషన్ కోసం భారత్ ఇద్దరు వ్యోమగాములను ఎంపిక చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు ఇది ఒక ప్రైవేట్ మిషన్. భారత్ నుంచి శుభాన్షు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ ఇందులో ఉన్నారు.

రక్షణ

సాంకేతిక సంగ్రహ సంవత్సరం
- 2024ను సైన్యం 'సాంకేతిక సంగ్రహ సంవత్సరం'గా ప్రకటించింది. సైనిక వ్యవస్థను సాంకేతికంగా అధునాతనం చేయడం ప్రధాన లక్ష్యం.

ఎస్4 జలంతర్గామి
- భారత్ తన నాలుగో అణు ఆధారిత బాలిస్టిక్ క్షిపణి జలంతర్గామి ఎస్4 ను అక్టోబర్ 16న విజయవంతంగా ప్రయోగించింది.

బ్రహ్మోస్ ఏరోస్పేస్
- అగ్నివీరులకు రిజర్వేషన్‌ను బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో కల్పించనున్నారు. సాంకేతిక విభాగంలో 15%, పరిపాలన విభాగంలో 50% ఈ రిజర్వేషన్లు దక్కనున్నాయి.

రుద్రం-1
- భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యాంటీ-రేడియేషన్ క్షిపణి రుద్రం-1ను విజయవంతంగా ప్రయోగించింది. దీన్ని వాయువు నుంచి ఉపరితలానికి ప్రయోగిస్తారు. డీఆర్‌డీవో దీన్ని అభివృద్ధి చేసింది.

టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్
- టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను గుజరాత్‌లోని వడోదరాలో అక్టోబర్ 27న ప్రారంభించారు. సీ-295 ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఇక్కడ తయారు చేయనున్నారు. ప్రధాని మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఏరో ఇండిన్
- 240 ఏరో ఇండిన్లను కొనుక్కొనేందుకు భద్రతలపై క్యాబినెట్ కమిటీ అనుమతిచ్చింది. భారత వైమానిక దళానికి సు-30 ఎంకేఐ ఎయిర్‌క్రాఫ్ట్‌లలో దీన్ని వినియోగిస్తారు. ఇందుకు రూ. 26 వేల కోట్లను వెచ్చించనున్నారు.

ఆదమ్య, అక్షర్
- ఆదమ్య, అక్షర్ అనే పేరుతో భారత తీర రక్షక దళం రెండో కొత్త గస్తీ నౌకలను ఏర్పాటు చేసింది. వీటిని గోవా షిప్ యార్డ్ తయారు చేసింది.

గతిశక్తి విద్యాలయంతో ఒప్పందం
- భారత సైన్యం, భారత వైమానిక దళాలు గతిశక్తి విశ్వవిద్యాలయంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. నైపుణ్యాలతో పాటు సామర్థ్య పెంపు, మౌలిక సదుపాయాల్లో సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన ఒప్పందం ఇది.

బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు
- డీఆర్‌డీవో, ఐఐటీ ఢిల్లీలో సంయుక్తంగా తేలికపాటి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లను అభివృద్ధి చేశాయి. వీటికి అడ్వాన్స్‌డ్ బాలిస్టిక్ ఫర్ హై ఎనర్జీ డిఫీట్ అని పేరు పెట్టాయి. పాలిమర్లను వినియోగించారు. అలాగే దేశీయంగా లభించే బోరాన్ కార్బైడ్, సెరామిక్ మెటీరియల్‌ను కూడా ఇందులో వాడారు.

రక్షణ రంగ ఎగుమతులు
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగ ఎగుమతులు రికార్డ్ స్థాయికి చేరాయి. రూ.21,083 కోట్ల విలువైన రక్షణ రంగ వస్తువులను భారత్ ఎగుమతి చేసింది.

ప్రాజెక్ట్ కుశ
- దీర్ఘ శ్రేణి వాయు రక్షణ వ్యవస్థలను సొంతంగా, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకొనేందుకు ఉద్దేశించిందే ప్రాజెక్ట్ కుశ. 2028-29 నాటికి వీటిని తయారు చేయాలన్నదే లక్ష్యం.

పర్యావరణం

కాప్-29 సదస్సు
- పర్యావరణానికి సంబంధించి ఆర్థిక వనరులు సమకూర్చుకునే ఉద్దేశంతో కాప్-29 సదస్సు అజర్‌బైజాన్‌లోని బాకులో నవంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించారు. ఆ దేశ సహజ వనరుల మంత్రి ముఖ్తార్ బహదూర్ బబయేవ్ దీనికి నేతృత్వం వహించారు. ఏటా 300 బిలియన్ డాలర్లు సమకూర్చేందుకు అభివృద్ధి చెందిన దేశాలు అంగీకరించాయి. 2035 వరకు ఈ వనరుల సమకూర్పు కొనసాగతుంది. అలాగే పారిస్ పర్యావరణ ఒప్పందంలో కుదుర్చుకున్న, ఒక్కో దేశానికి చెందిన కర్బన క్రెడిట్‌లకు కూడా ఈ సమావేశంలో తుది రూపునిచ్చారు. కార్బన్ క్రెడిట్‌లకు సంబంధించి ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఒక వాణిజ్య వేదికను ఏర్పాటు చేస్తారు. అయితే 300 బిలియన్ డాలర్ల సమకూర్పునకు సంబంధించి భారత్ విభేదించింది.

జీవ వైవిధ్య సదస్సు
- జీవ వైవిధ్యంపై ఐక్యరాజ్య సమితి కాప్ సదస్సు-16 అక్టోబర్ 21 నుంచి నవంబర్ 1 వరకు కొలంబియాలోని కాలి నగరంలో నిర్వహించారు. జాతీయ జీవ వైవిధ్య వ్యూహం-కార్యాచరణ ప్రణాళికలో మార్పులను ఇది చేసింది. కున్మింగ్-మాంట్రియల్ ప్రపంచ జీవ వైవిధ్య ఫ్రేమ్‌వర్క్‌కు ఇది అనుగుణంగా ఉంది. జీవ వైవిధ్యానికి అవసరమైన మొత్తం నగదులో కనీసంగా 50% స్థానిక గిరిజనులకు, మహిళలకు, యువతకు కూడా ప్రాధాన్యం ఇచ్చేలా ఉండాలని నిర్ణయించారు. ఆర్టికల్ 8జే కు సంబంధించి శాశ్వత వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

భారత చ్యూహం
- జీవ వైవిధ్య సదస్సు సందర్భంగా భారత్ తన నూతన జాతీయ జీవ వైవిధ్య కార్యాచరణను ప్రకటించింది. 2030 నాటికి కనీసంగా 30% భూమి, జలం, తీర ప్రాంతాలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చింది. ఇందుకు భారత్ రూ.32,200 కోట్లను 2017-18 నుంచి 2021-22 సంవత్సరం వరకు వ్యయం చేసింది. 2029-30 నాటికి రూ.81,644.88 కోట్లు అవసరమవుతుందని అంచనా వేసింది.

హిమానీ నద సరస్సులు
- హిమాలయ ప్రాంతంలో హిమానీ నద సరస్సులు, ఇతర జల వ్యవస్థల వైశాల్యం రీత్యా విస్తరిస్తున్నాయని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. కేంద్ర జల సంఘం ఇచ్చిన నివేదిక ప్రకారం 33.7% ఇవి పెరిగాయి. ముఖ్యంగా లడఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కింలో ఈ విస్తరణ కనిపిస్తుంది.

అత్యంత కాలుష్య నగరం
- ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా పాకిస్తాన్‌లోని లాహోర్ నిలిచింది. స్విస్ కేంద్రంగా పనిచేసే వాయు నాణ్యత పరిశీలన సంస్థ ఐక్యూఎయిర్ ఈ వివరాలను విడుదల చేసింది. ఢిల్లీ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది.

పర్యావరణ గణాంకాలు
- 2013-21 మధ్య మడ అడవుల్లో 8% పెరుగుదల ఉందని 'పర్యావరణ గణాంకాలు-2024' పేరుతో కేంద్ర గణాంకాల కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ నివేదికను విడుదల చేసింది. 2000 నుంచి 2023 మధ్య రక్షిత ప్రాంత వైశాల్యం 16% పెరిగింది. సంఖ్యా పరంగా ఈ పెరుగుదల 72% ఉందని ఈ నివేదికలో పేర్కొన్నారు.

రామ్‌సర్ సైట్లు
- దేశంలో రామ్‌సర్ సైట్ల సంఖ్య 85కు చేరింది. కొత్తగా తమిళనాడులో నంజరాయన్ పక్షుల అభయారణ్యం, కుజువెలి పక్షి అభయారణ్యం, మధ్య ప్రదేశ్‌లోని తవ రిజర్వాయర్‌ను ఈ జాబితాలో చేర్చారు.

పర్యావరణంపై కృత్రిమ మేధ ప్రభావం
- కృత్రిమ మేధతో పర్యావరణంపై ప్రభావం పడుతుదని గూగుల్ సంస్థ నివేదికలో పేర్కొంది. ఏఐ టూల్స్‌తో విద్యుత్ వినియోగం 13% పెరుగుతుంది. కాబట్టి ఉద్గారాలు కూడా పెరుగుతాయని వెల్లడించింది.

అరోభారా
- ఐఐటీ బాంబే శాస్త్రవేత్తలు రూపొందించారు. నీటిలో ఫినాల్, బెంజీన్, గైలిన్ తదితర హానికర పదార్థాలు ఉన్నాయా? లేదా? అని గుర్తిస్తుంది.

లైడార్ సాంకేతిక
- ఎల్ఐడీఏఆర్ సాంకేతికతను వినియోగించి ఇప్పటివరకు కనిపించని మాయన్ నగరాన్ని మెక్సికో అడవుల్లో గుర్తించారు. ఎల్ఐడీఏఆర్ అంటే లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్. పల్సర్ లేజర్ కిరణాలు ఇందులో వినియోగిస్తారు.

లైపై సాంకేతిక
- ఈ సాంకేతికతను అభివృద్ధి చేసుకొనేందుకు బెల్మెన్ని అనే అంకుర సంస్థకు అనుమతి లభించింది. లైపై అంటే లైట్ ఫిడెలిటీ. ఇది ఒక వైర్‌లెస్ కమ్యూనికేషన్ సాంకేతికత. రేడియో పౌనఃపున్యం బదులు కాంతిని ఇందులో వినియోగిస్తారు.

సైబర్ నేరాలతో నష్టం
- సైబర్ నేరాల మూలంగా జీడీపీలో 0.7 శాతం నష్టం ఉంటుందని, నగదు రూపంలో అయితే రూ.1.2 లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుందని ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ వెల్లడించింది.

పరం రుద్ర
- దేశ వ్యాప్తంగా మూడు పరం రుద్ర సూపర్ కంప్యూటర్లను ప్రధాని ప్రారంభించారు. పుణె, కోల్‌కతా, ఢిల్లీలో ఇవి అందుబాటులోకి వచ్చాయి. పుణెలో జియోంట్ మీటర్ రేడియో టెలిస్కోప్ కంప్యూటర్ ఉంది. వేగంగా వచ్చే రేడియో బర్స్ట్‌లను ఇది కొలుస్తుంది. ఢిల్లీలోని కంప్యూటర్ ఇంటర్ యూనివర్సిటీ యాగ్జిలరేటర్ సెంటర్‌గా పనిచేస్తుంది. కోల్‌కతాలో ఎస్ఎన్ బోస్ కేంద్రం లో ఏర్పాటు చేశారు. అంతరిక్షం, భూ శాస్త్ర విజ్ఞానంలో ఇది అధునాతన పరిశోధనలు చేస్తుంది.

ఇయర్ రౌండప్ ఇచ్చినవారు

వి. రాజేంద్రశర్మ, ఫ్యాకల్టీ
9849212411

ఒలింపిక్స్-పారాలింపిక్స్

- పారిస్ వేదికగా ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహించారు. 1900, 1924 తర్వాత ఈ నగరంలో జరిగిన ఒలింపిక్స్ ఇవి. జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు ఒలింపిక్స్, ఆగస్ట్ 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు పారాలింపిక్స్ నిర్వహించారు.
- ఒలింపిక్స్‌లో అత్యధిక పతకాలతో అమెరికా పారాలింపిక్స్‌లో చైనా అగ్రస్థానంలో నిలిచాయి. 'గేమ్స్ వైడ్ ఓపెన్' అనే నినాదంతో ఈ ఏడాది క్రీడలను నిర్వహించారు.
- ఒలింపిక్స్‌లో భారత్‌కు 6 పతకాలు, పారాలింపిక్స్‌లో 29 పతకాలు దక్కాయి. పతకాల పట్టికలో ఒలింపిక్స్‌లో భారత్ 71వ స్థానంలో ఉండగా పారాలింపిక్స్‌లో 18వ స్థానంలో ఉంది.
- ఒలింపిక్స్‌లో అమెరికా 40 బంగారు, 44 వెండి, 42 కాంస్య పతకాలను పొందింది. చైనా కూడా 40 బంగారు పతకాలు, 27 వెండి, 24 కాంస్య పతకాలను గెలుచుకుంది. భారతదేశం ఒక వెండి, ఐదు కాంస్య పతకాలను పొందింది.
- ఈ ఏడాది ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 117 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మను భాకర్ సంచలనం సృష్టించింది. రెండు పతకాలను గెలుచుకుంది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలను పొందిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డ్ సృష్టించింది. మహిళల 10 మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో సరబ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి కాంస్యాన్ని సాధించింది. ఈ ఒలింపిక్స్‌లో భారత్ తరపున తొలి విజేత కూడా మను భాకరే. ఆమె హర్యానా రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణి.

నీరజ్ చోప్రా
- నీరజ్ చోప్రా జావెలిన్ త్రోలో వెండి పతకాన్ని దక్కించుకున్నాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతక విజేత. భారత్ నుంచి బంగారు, వెండి పతక విజేతగా నిలిచిన ఏకైక క్రీడాకారుడు నీరజ్ చోప్రానే.

కాంస్యాన్ని పొందినవారు
- స్వప్నిల్ కుసాలే- పురుషుల 50 మీటర్లు
- అమన్ సెహ్రావత్- రెజ్లింగ్-57కేజీల ఫ్రీస్టైల్
- హాకీలో భారత జట్టు కాంస్య పతకాన్ని గెలిచింది. 2020లో ఇదే పతకాన్ని గెలిచింది. 1968, 72 ఒలింపిక్స్‌లలో వరుసగా వెండి పతకాలు, తాజాగా 2020, 24లో ఇదే స్థాయిలో పొందింది. హాకీలో భారత్ ఇప్పటి వరకు 13 పతకాలను గెలుచుకుంది. అందులో ఎనిమిది బంగారు, ఒక వెండి, 4 కాంస్య పతకాలు ఉన్నాయి.
- ఈ ఏడాది ఒలింపిక్ జ్యోతిని భారత్ తరపున పట్టుకుంది అభినవ్ బింద్రా.
- మొత్తం 16 క్రీడాంశాల్లో భారత్ పోటీ పడింది. 50 కేజీల విభాగంలో వినేష్ ఫోగట్ ఫైనల్‌కు చేరింది. బరువు ఎక్కువ ఉన్నారన్న కారణంతో ఆమెను అనర్హురాలిగా ప్రకటించారు.
- ఒలింపిక్స్ జట్టుకు గగన్ నారంగ్ చెఫ్ డీ మిషన్‌గా వ్యవహరించారు. ప్రారంభ వేడుకల్లో పతాకధారులుగా పీవీ సింధు, టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు శరత్ కమల్ వ్యవహరించారు. ముగింపు వేడుకలకు మనుభాకర్, శ్రీజేష్ పతాకధారులు.
- బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్ సెమీ ఫైనల్‌కు చేరాడు. ఈ ఘనతను సాధించిన తొలి క్రీడాకారుడు ఆయన.
- ఇప్పటి వరకు అన్ని ఒలింపిక్స్‌లో భారత్ సాధించిన పతకాలు-41

పారాలింపిక్స్
- ఈ ఏడాది పారాలింపిక్స్‌లో భారత్ 29 పతకాలను గెలిచింది. అందులో ఏడు బంగారు, తొమ్మిది వెండి, 13 కాంస్యాలను పొందింది. 2020 పారాలింపిక్స్‌లో బంగారు, కాంస్య పతకాలను పొందిన అవని లేఖరా తాజా పారాలింపిక్స్‌లోనూ బంగారు పతకాన్ని సాధించింది.
- పారాలింపిక్స్‌లో పతాకధారులుగా ప్రారంభ వేడుకలకు సుమిత్ అంటిల్, భాగ్యశ్రీ జాదవ్, ముగింపు వేడుకలకు ప్రీతి పాల్, హర్విందర్ సింగ్ వ్యవహరించారు.

బంగారు పతక విజేతలు
- అవని లేఖరా- షూటింగ్
- నితేష్ కుమార్- పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3-బ్యాడ్మింటన్
- సుమిత్ అంటిల్- జావెలిన్ త్రో ఎఫ్-64
- ధర్మబిర్- పురుషుల క్లబ్ త్రో ఎఫ్51-అథ్లెటిక్స్
- ప్రవీణ్ కుమార్- పురుషుల హైజంప్ టీ64
- నవ్‌దీప్ సింగ్- పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41
- హర్విందర్ సింగ్- ఆర్చరీ

రజతం
- మనీష్ నర్వాల్- పురుషుల 10 మీ. ఎయిర్ పిస్టల్ ఎస్హెచ్1
- సిమ్రన్- మహిళల 200 మీ. అథ్లెటిక్స్
- నిత్యశ్రీ శివన్- మహిళల సింగిల్స్ ఎస్హెచ్6-బ్యాడ్మింటన్
- మనీషా రాందాస్- మహిళల సింగిల్స్-బ్యాడ్మింటన్
- రాకేశ్ కుమార్/శీతల్‌దేవి- మిక్స్‌డ్ టీం-ఆర్చరీ

టీ-20
- పురుషుల టీ-20 క్రికెట్ ప్రపంచ కప్‌ను భారత జట్టు గెలుచుకుంది. ఫైనల్స్‌లో భారత్ దక్షిణాఫ్రికాను ఓడించింది. ఫైనల్స్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా విరాట్ కోహ్లీ గెలుచుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా జస్ప్రిత్ బుమ్రా నిలిచాడు.
- మహిళల టీ-20 ప్రపంచ కప్‌ను న్యూజిలాండ్ జట్టు గెలుచుకుంది. తుది పోరులో దక్షిణాఫ్రికాను ఓడించింది. టోర్నీని దుబాయ్‌లో అక్టోబర్ 3 నుంచి 20 వరకు నిర్వహించారు. ఈ పోటీలను బంగ్లాదేశ్‌లో నిర్వహించాలి. రాజకీయ అనిశ్చిత పరిస్థితితో యూఏఈకి మార్చారు.